బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎల్ వోసీ అందజేత

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, ఆగస్టు 16: ఎల్‌వోసీ పేదల పాలిట వరమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు తెల్గమల్ల రవి కురమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం రూ. 5 లక్షల ఎల్ ఓసీ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశాడు. వారి వెంట నాయకులు కృష్ణ, సామ రవి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

మొయినాబాద్, ఆగస్టు 16: ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద మంగళారం సబ్ సెంటర్‌లో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న కాడిగళ్ల శోభ సేవలను గుర్తించి ఆమెకు కలెక్టర్ శశాంక ప్రశంసా పత్రాన్ని అందజేశారు. పెద్దమంగళారం సబ్ సెంటర్‌లో ఏఎన్ఎమ్‌గా ఉత్తమ సేవలను అందిస్తూ, ప్రజలకు ఆరోగ్యం పట్ల సరైన సూచనలు, సలహాలు అందిస్తూ మొయినాబాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఉత్తమ సేవకు రాలిగా ఎంపికయ్యారు.

బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి

కడ్తాల్, ఆగస్టు 16: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి సాధించారని మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని ఎగిరిశెట్టి శంకరయ్య, ఫాతిమాబేగం అనారోగ్యంతో బాధపడుతూ దవాఖానలో చికిత్స పొందారు. వైద్యానికి అయిన ఖర్చుల కోసం వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి సహకారంతో శంకరయ్యకు రూ.60వేలు, ఫాతిమాకు రూ.20 వేలు మంజూరయ్యాయి. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులకు దశరథ్‌నాయక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సబ్బండ వర్ణాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ పాలన సాగిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు పాండునాయక్, ఇర్షాద్, రమేశ్, శ్రీను, భీమన్, మహేశ్, రవి, సత్యం, రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

సామూహిక వ్రతాలతో

సంతరించుకొన్న ఆధ్యాత్మిక శోభ

ఆమనగల్లు సత్యసాయి మందిరంలో వరలక్ష్మీవ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

ఆమనగల్లు, ఆగస్టు 16: పట్టణంలోని శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో సత్యసాయి మందిరం, వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీవ్రతం పురస్కరించుకొని మహిళలు పెద్ద ఎత్తున్న వ్రతాలు నిర్వహించి అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పాహిశెట్టి రాము, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ శ్రీనివాస్, పుల్లయ్య, విశ్వనాథం, సంజీవ్‌కుమార్, గోల్డ్ రాము, సురేశ్, తిరుపతయ్య, బ్రహ్మం, శ్రీను, రాంమోహన్ పాల్గొన్నారు.

కడ్తాల్ : మండలంలోని ఆలయాలు, ఇండ్లలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

షాబాద్ : షాబాద్ మండల కేంద్రంలోని సరస్వతీ శిశు మందిర్‌లో వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమితి సభ్యులు గోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేయగా, శ్రీలతారెడ్డి వీహెచ్‌పీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వక్తగా పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా ఇండ్లలో మహిళలు వరలక్ష్మీవ్రతాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథ్‌రెడ్డి, సమితి కార్యదర్శి నారాయణ, కమిటీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి రమేశ్‌గౌడ్, కోశాధికారి యాదవరెడ్డి, పూర్వ విద్యార్థి పరిషత్ అధ్యక్షుడు శివరాజ్, నర్సింహులుగౌడ్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరం, కన్యకాపరమేశ్వరీ ఆలయంతో పాటు శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహించారు.

చిలుకూరులో ..

మొయినాబాద్ : మండల పరిధిలోని చిలుకూరులో మహిళలు తమ ఇండ్లల్లో భక్తిశ్రద్ధలతో వ్రతాలు చేశారు.

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని త్రిశక్తి ఆలయంలో మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో మహిళలు వరలక్ష్మీ వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల తుర్కయాంజాల్ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీల్లో పూజలు చేశారు.

చేవెళ్ల టౌన్ : చేవెళ్ల మండల కేంద్రంలోని కొనగట్టు పైన వెలిసిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమ అర్చన చేసి మొక్కులు చెల్లించారు. అదేవిధంగా చేవెళ్ల మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు.

షాబాద్ లో వరలక్ష్మీ వ్రతం పూజ చేస్తున్న మహిళలు

చేవెళ్ల టౌన్ : పూజలో పాల్గొన్న మహిళలు

షాబాద్ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ లో ..

ఇబ్రహీంపట్నంలోని త్రిశక్తి దేవాలయంలో..

డ్రగ్స్, గంజాయిని నిర్మూలిద్దాం

అవగాహన పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎస్ఐ

ఆమనగల్లు, ఆగస్టు 16: డ్రగ్స్ గంజాయిని నిర్మూలించి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆమనగల్లు ఎస్ఐ వెంకటేశ్ అన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో డీవైఎఫ్ఐ రూపొందిన డ్రగ్స్ సంబంధించి అవగాహన పోస్టర్‌ను డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి ఎస్ఐ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరమని, దేశ ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామార్థ్యాలు యువత సొంతమని అలాంటి యువతలో కొంత మంది దురదృష్టవశాత్తు మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాలను సర్వం కోల్పోతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్, నాయకులు పవన్‌కుమార్, వినోద్, చంద్రశేఖర్, చంద్రకుమార్ పాల్గొన్నారు.

నాలుగు కేజీల గంజాయి లిక్విడ్ స్వాధీనం

ఆదిబట్ల : గంజాయి లిక్విడ్ సరఫరా చేస్తున్నారన్న సమాచారంతో శుక్రవారం సాయంత్రం ఆదిబట్ల లో ముగ్గురిని అరెస్టు చేసి వారి నుంచి నాలుగు కేజీల గంజాయి లిక్విడ్‌ని స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తల్లాపు రెడ్డి సుధీర్, తలపురెడ్డి దేములు, కేశంపెట్టి శంకర్ రావులు నాలుగు కేజీల గంజాయి లిక్విడ్‌ని అమ్మడానికి ఆదిబట్ల టీసీఎస్ ఎదుట యత్నించగా, పక్కా సమాచారం అందుకున్న పోలీసులు వారి నుంచి ఆ లిక్విడ్‌ను స్వాధీనం చేసుకుని వారిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని సీఐ తెలిపారు.

గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యుడిగా శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసిన తెలంగాణ పొలిటికల్ జేఏసీ చైర్మన్, జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంని పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తారి రాజిరెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

- షాబాద్, ఆగస్టు 16

సభ్యత్వం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

ఇబ్రహీంపట్నంరూరల్, ఆగస్టు 16 :సభ్యత్వ అభియాన్ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం యాచారం మండలాల్లోని గురుకుల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కోట్ల కాశీరావు, ప్రధాన కార్యదర్శి రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల టీచర్ల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యుగంధర్‌రెడ్డి జిల్లా నాయకుడు నరసింహ, యాచారం మండల బాధ్యులు కావలి రాజు, చిందం శ్రీనివాసులు పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన

విగ్రహాలకు పూజలు చేస్తున్న
మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దంపతులు

కొత్తూరు, ఆగస్టు 16 : మున్సిపాలిటీలో పోచమ్మ, మైసమ్మ , ఎల్లమ్మ ఆలయాల పునర్ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం 8:30 గోపూజ, గురు ప్రార్థన, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, దీక్ష దారుణం, అఖండ స్థాపన, తీర్థప్రసాద వితరణ జరిగాయి. అనంతరం యాగశాల ప్రవేశం చేశారు. సాయంత్రం హోమం, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. పూజల్లో మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ దంపతులు, కౌన్సిలర్ వీరమని హేమా దేవేందర్ ముదిరాజ్ దంపతులు, కౌన్సిలర్ బ్యాగరి ప్రసన్నలత యాదయ్య దంపతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మొయినాబాద్, ఆగస్టు 16: అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి ఒక్కరూ అమలు పరచాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంచర్ల శేఖర్ అన్నారు. మండల పరిధిలోని హిమాయత్‌నగర్ గ్రామంలోని అంబేద్కర్ యువజన భవనానికి నాయకుడు అశోక్‌యాదవ్ ఏర్పాటు చేసిన గేటును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంచర్ల శేఖర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షుడు షాబాద్ సందీప్ కుమార్, షాబాద్ శాంతి కుమార్, రోహిత్, షాబాద్ మధు, పూడూరు అన్నల్, కంజర్ల ప్రమోద్, గునుగుర్తి అరుణ్ పాల్గొన్నారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

చేవెళ్ల టౌన్ : వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మొయినాబాదులో అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చేవెళ్ల టౌన్, ఆగస్టు 16: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయమని రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి గుండాన్నగారి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి తెలిపారు. దివంగత ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా బీజేపీ నాయకులు చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అభిషేక్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, భార్గవ్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గణేశ్, జై సింహారెడ్డి, నవీన్, దామోదర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొయినాబాద్ : భారత మాజీ ప్రధాని, భారతరత్న అవార్డు గ్రహీత అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు మామిడి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

తుర్కయాంజాల్ : భారత మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతిని శుక్రవారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో బీజేపీ నాయకులు రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

విద్యార్థులకు దుస్తులు, కుర్చీల అందజేత

మొయినాబాద్‌లోని సురంగల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు పంపిణీ చేస్తున్న గ్రామస్తుడు విఘ్నేశ్‌రెడ్డి

పెద్ద అంబర్‌పేట, ఆగస్టు 16: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

మొయినాబాద్ : మండల పరిధిలోని సురంగల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-2 లోని చిన్నారులకు గ్రామానికి చెందిన నిర్ధుల విఘ్నేశ్‌రెడ్డి శుక్రవారం కుర్చీలు పంపిణీ చేశారు.

తహసీల్దార్‌కు ఘన సన్మానం

కడ్తాల్, ఆగస్టు 16: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన కడ్తాల్ తహసీల్దార్ ముంతాజ్, ఎస్ఐ వరప్రసాద్ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో కలెక్టర్ శశాంక నుంచి అవార్డులు అందుకున్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్, ఎస్ఐని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, బీచ్చానాయక్, వెంకటేశ్, భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, జహంగీర్‌బాబా, లక్ష్మయ్య, యాదగిరిరెడ్డి, శంకర్, మల్లేశ్‌గౌడ్, అశోక్, భానుకిరణ్, రాజేశ్, షాబుద్దీన్, సురేశ్, మహేశ్ పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం

మొయినాబాద్, ఆగస్ట్ 16 : మండల పరిధిలోని ఎనికేపల్లి గ్రామంలో కీర్తిశేషులు అండాపూర్ యాదయ్య జ్ఞాపకార్థం కుమారులు అండాపూర్ సురేశ్, సునీల్ అన్నదమ్ములు గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ.10 వేలు నగదు, షీల్డ్, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5 వేలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనంద్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాము, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముదిగొండ ప్రభాకర్ యాదవ్, యువ నాయకులు విఘ్నేశ్, నరేందర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, యాదగిరి, సురేశ్, కరంచంద్, మహమ్మద్ యూసఫ్, రజనీకాంత్, ప్రవీణ్, డప్పు శివకుమార్, కుమ్మరి సుధాకర్, శ్యామ్ లాల్, మహేశ్ గౌడ్, సురేశ్ పాల్గొన్నారు.

పీసీ తండాలో దొంగల అలజడి

దొంగతనం జరిగిన ఇంట్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

మంచాల, ఆగస్టు 16: మండలంలోని పటేల్ చెరువు తండాలో రెండు ఇండ్లల్లో గురువారం రాత్రి చోరీ జరిగిన ఘటన మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. పటేల్ చెరువు తండాకు చెందిన మెగావత్ మోహన్ నాయక్, రవీందర్ నాయక్ ఇండ్లలో గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. మాజీ సర్పంచ్ మోహన్‌నాయక్ ఇంట్లో తులం బంగారంతోపాటు రవీందర్‌నాయక్ ఇంట్లో 50 తులాల వెండి దొంగలు అపహరించినట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మంచాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మగ్గం అల్లికలపై ఉచిత శిక్షణ

షాబాద్, ఆగస్టు 16: గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మగ్గం అల్లికలపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సత్తయ్య శుక్రవారం తెలిపారు. బ్యాంకర్ల గ్రామీణ ఔత్సాహికుల అభివృద్ధి సంస్థ సహకారంతో బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలోని మహిళలకు ఉచితంగా జర్దోసి, మగ్గం, అల్లికలపై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. బ్రెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 18 నుంచి 40 సంవత్సరాల లోపు మహిళలందరికీ షాబాద్ మండల కేంద్రంలో మగ్గం వర్క్ నేర్పించబడుతుందన్నారు. ఈ శిక్షణలో ఉచిత మధ్యాహ్న భోజనం వసతి, శిక్షణ పొందిన సర్టిఫికెట్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 2వ తేదీన షాబాద్ మండల కేంద్రంలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు 3 పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు, ఆధార్ కార్డుతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు 9949104515 నంబర్‌కు సంప్రదించాలన్నారు.

దాడులకు నిరసనగా స్వచ్ఛంద బంద్

మొయినాబాద్, ఆగస్టు 16: బంగ్లాదేశ్ లో వరుసగా హిందువులపై దాడులకు పాల్పడుతూ చిత్రహింసలకు గురిచేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం మొయినాబాద్ బంద్‌కు ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ పిలుపునిచ్చింది. శుక్రవారం మొయినాబాద్ మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ సంఘాలతో పాటు హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి బంద్‌లో పాల్గొన్నారు. దుకాణాల సముదాయాలను వ్యాపారులు స్వచ్ఛందంగా ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు మూసివేసి తమ నిరసన తెలిపారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ కార్యకర్తలు హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై బంగ్లాదేశ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బంద్‌కు వివిధ సంఘాలు, వివిధ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి.

ఆలయాల పునర్నిర్మాణానికి విరాళం

కొత్తూరు, ఆగస్టు 16 : గ్రామ దేవతల ఆలయాల పునర్నిర్మాణానికి మున్సిపాలిటీలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మేకల కుటుంబ సభ్యులు రూ.1,01600 విరాళాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, సదానందం గౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల కుటుంబ సభ్యులు మల్లయ్యయాదవ్, బుచ్చయ్యయాదవ్, నరసింహ యాదవ్, రవీందర్‌యాదవ్, రాజూయాదవ్, గణేశ్‌యాదవ్, గ్రామ పెద్దలు శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్ మాదారం నరసింహగౌడ్, ప్రసన్నలత, హేమ, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గణేశ్‌గౌడ్, సురేందర్, అర్జునయ్యగౌడ్, రాజు, అంజయ్య, వెంకటేశ్ శ్రీను, సత్యనారాయణగౌడ్, శివాజీ, శ్రావణ్, గిరి, బాలు పాల్గొన్నారు.